# Field visit in the Part of Faculty Development Programme On Rural Immersion and Community Engagement

తేది:05.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయం మహాత్మాగాంధి గ్రామీణ విద్యా జాతీయ సంస్థ సహకారంతో డా.యశోధ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న  ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ 'గ్రామంతో మమేకం' కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ రోజు వర్క్‌షాపులో పాల్గొనేందుకు కనమనపల్లె గ్రామానికి క్షేత్ర పర్యటన కార్యక్రమాన్ని వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య పెంచలయ్య గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్క్‌షాపు సభ్యులు అక్కడ గ్రామస్థులతో మమేకమై వారి నుండి ఆ గ్రామం యొక్క చరిత్ర, విద్య, వైద్య, సంస్కృతీ సంప్రదాయాలు ఆ గ్రామంలో గల నీటి వసతి, పారిశుద్ధ్యం, ఆర్థిక వనరులు మొదలైన విషయాల గురించి అడిగి తెలుసుకుని గ్రామం అభివృద్ధి చెందడానికి గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో సమావేశమై గ్రామానికి అవసరమైన వసతులు, సౌకర్యాల గురించి చర్చించుకుని ఏకతాటిపై ఉండి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ పొందేటట్లు ఒక నిర్ణయానికి రావాలని, అదేవిధంగా గ్రామంలో ఏ సమస్యనైనా ఎదురైనప్పుడు ఐక్యమత్యంతో ఎదుర్కొనేందుకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కనమనపల్లెలో వర్క్‌షాప్ సభ్యులందరూ పాల్గొని ఆ గ్రామం యొక్క చిత్రాన్ని ముగ్గులతో వేసి ఆదర్శగ్రామంగా ఉండాలంటే ఏయే సౌకర్యాలు, వసతులు కలిగివుండాలో ఈ చిత్రం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌జిఎన్‌సిఆర్‌ఇ ఫ్యాకల్టీ శ్రీసాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




2019-9-5 11:47


2019-9-5 12:12


2019-9-5 12:25

